# గణితశాస్త్రంలో డాక్టరేట్ సాధించిన మహాలక్ష్మి కచ్చళ్ళ

**అల్వాల్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):** గణితశాస్త్ర రంగంలో ప్రతిభను చాటుకున్న మహాలక్ష్మి కచ్చళ్ళ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (గ్రాష్ట్ర.ణ) డిగ్రీను విజయవంతంగా పొందారు. విశ్వవిద్యాలయం నిర్దేశించిన అన్ని అకాడమిక్ ప్రమాణాలను సమర్థంగా పూర్తి చేసి, ఆమె ఈ ప్రతిష్ఠాత్మక డాక్టరేట్‌ను అందుకున్నారు."మాగ్నెటోహైడ్రోడైనమిక్ నాన్-న్యూటోనియన్ హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్‌లో హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ (థర్మోఫోరెసిస్ మరియు బ్రౌనియన్ ప్రభావాలతో)" అనే విశిష్టమైన అంశంపై ఆమె తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ పరిశోధనకు డా. పి. శ్రీ రామచంద్ర మూర్తి మార్గదర్శకత్వం అందించారు. మహాలక్ష్మి తన థీసిస్‌ను 2025 నవంబర్




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

శుక్రవారం 10, ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు : 10





## నార్సింగిలో ఫుట్ పాత్ ఆక్రమణలపై..

# జీసిఎంసి అధికారులు కొరడా

- రోడ్డు కిరువైపులా వందల సంఖ్యలో ఫుట్ పాత్ అక్రమణలు గుర్తింపు
- భారీ పోలీసు బందోబస్తు మధ్య 137 ఫుట్ పాత్ ఆక్రమణలు కూల్చివేతలు
- ఫుట్ పాత్ ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చేస్తే చర్యలు తప్పవు
- -నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) ఫుట్ పాత్ ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చేస్తే చర్యలు తప్పవని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణ పై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కొరడా గురిపించారు. నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలతో గురువారం నార్సింగి సర్కిల్ ఏసిపి మనోహర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి నార్సింగిలోని ఆర్కే గార్డెన్ నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం వరకు, సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి వైయస్సార్ స్టాచ్ వరకు, రాయల్ ఫంక్షన్ హాల్ నుండి నార్సింగి సర్కిల్ వరకు

## ఘనంగా 'సర్కార్ బాయి' మూవీ ప్రారంభం

### - సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ లో పూజా కార్యక్రమాలు




ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి తెలంగాణ సామాజిక నేపథ్యంతో రాబోతున్న చిత్రం 'సర్కార్ బాయి'. శ్రీరామ్ నిర్మల సాయి కీర్తన హీరోహీరోయిన్లుగా లారా దర్శకత్వంలో రూపొందుతున్న 'సర్కార్ బాయి' చిత్రానికి సికింద్రాబాద్ గణేష్ టెంపుల్‌లో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముహూర్తం కార్యక్రమంలో భాగంగా నిర్మాత తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా దర్శకులు లారా ముహూర్తం షార్ట్ కు డైరెక్షన్ వహించారు ముహూర్తం షాట్‌ను తెలంగాణ ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి దాస్య నాయక్ క్లాప్ కొట్టారు ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కు అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. దర్శకులు లారా మాట్లాడుతూ..1985 సం

## చైన్ స్నాచర్ ను అరెస్ట్ చేసిన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ సిబ్బంది



హైదరాబాద్ ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి ) : సికింద్రాబాద్ రైల్వే పోలీస్ సిబ్బంది సంయుక్తంగా పనిచేసి ఒక చైన్ స్నాచర్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు అన్నపు రెడ్డి శ్రీనివాస రెడ్డి రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది స్వాధీనం సుమారు రూ. 6.75 లక్షల విలువైన 45 గ్రాముల బంగారు ఆభరణాలునిందితుడు షేర్ మార్కెట్ నష్టాలు,ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని, సులభంగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు.2,3, ఏప్రిల్ తేదీల్లో కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మహిళల గొలుసులు లాక్కొని, నెమ్మదిగా కదులుతున్న రైలు నుంచి దూకి పరారయ్యాడు.9 ఏప్రిల్ ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నం.4 వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా పోలీసులు

## కొండాపూర్ లో 100 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఎన్ ఎస్ యు ఐ లో ప్రస్థాన నీ ప్రారంభించి దేశ రాజకీయాల్లో అనేకమంది సేవలందిస్తున్నారు**

**- విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఎన్ఎస్యుఐ ఎల్లప్పుడూ ముందుంటుంది**

**- తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** ఎన్ ఎస్ యు ఐ లో తన ప్రస్థానాన్ని ప్రారంభించి అనేకమంది దేశ రాజకీయాల్లో అగ్రస్థానంలో దేశానికి సేవనందిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. మేడ్చల్–మల్కాగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఐడిపిఎల్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్, పృధ్వీ రాజ్ అధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు కూన రాఘవేంద్ర గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సాధు యాదవ్, వెంకటేష్ బిల్లా, తెలంగాణ రాష్ట్ర నాయకులు రితేష్ రావు, కుందన్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగు పెట్టిన ఎంతోమంది తొలి తరం నాయకులకు ఎన్ ఎస్ యు ఐ ఒక శక్తివంతమైన వేదికను కల్పించిందన్నారు. ఇక్కడ తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారిలో అనేకులు నేడు ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ముఖ్యమంత్రులుగా కూడా దేశానికి సేవలందిస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఎన్ ఎస్ యు ఐ లక్షలాది మంది విద్యార్థులకు వారి విద్యాపరమైన ప్రస్థానంలో సహాయపడిందన్నారు. వారిలో అనేకులు ఇప్పుడు దేశ నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తున్నారని, విద్యార్థుల సమస్యలను లేవనెత్తడంలోనూ, మన దేశ సామాజిక ఐక్యతను పరిరక్షించడంలోనూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యూఐ నాయకులు సాయి కిరణ్, విజయ్ రెడ్డి, సాద్విక్, హరి రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జార్జిరెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా గోడపత్రిక ఆవిష్కరణ



**ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** సనత్ నగర్ బీసీ గర్ల్స్ హాస్టల్ లో పి డి ఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి కే వంశీ కుమార్ అధ్యక్షతన జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కే గణేష్ పాల్గొని మాట్లాడుతూ కొన్ని మరణాలు చరిత్రను సృష్టిస్తాయి అనేక మరణాలు ప్రాధాన్యత లేకుండా కాలగర్భంలో కలిసిపోతాయి. చరిత్రను సృష్టించే మరణాలు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆ కోవలోకి కామ్రేడ్ జార్జి రెడ్డి అమరత్వం వస్తుంది. తొలుత ఉస్మానియా క్యాంపస్లో మతోన్మాద గుండా రౌడీజాలకు వ్యతిరేకంగా పోరాడిన జార్జి . క్రమంగా హేతువాద దృక్పధాన్ని అలవంచుకున్నాడు. ప్రగతిశీల ఆలోచనలు పెంచుకున్నాడు. భూస్వామ్య విధానాన్ని దోపిడి పీడనాలను మట్టుబెట్టాలని భావించాడు. దోపిడీ వ్యవస్థను కుల్చాలన్నారు. మార్క్సిజం చదివి . కమ్యూనిస్టుగా అంతర్జాతీయ వాదిగా, ఎదిగాడు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి పిడిఎస్యు విద్యార్థి సంఘ స్థాపనకు పునాది అయ్యాడు. పీడిత తాడిత విద్యార్థులను కూడగట్టి ప్రగతిశీల భావాలను వెదజల్లాడు. మతోన్మాద గుండాల అరాచకాలకు అడ్డుపడ్డాడు. ఇది ఓర్వ. లేని పాసిస్ట్ మూకలు కామ్రేడ్ జార్జిని బలికున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి ప్రవీణ్ సుప్రియ ప్రియాంక వెన్నెల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆడంబరమెరుగని ఆదర్శ నేత చంద్రరాజేశ్వర రావు:డాక్టర్ కె నారాయణ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** కమ్యూనిస్ట్ యోధుడు చంద్ర రాజేశ్వర్ రావు 32వ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్, కొండాపూర్, సీఆర్ ఫౌండేషన్ లోని అయన విగ్రహానికి సీ ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె నారాయణ. అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులు అజీజ్ పాషా, జల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస రెడ్డి, ఫౌండేషన్ కార్యదర్శులు చెన్నమనేని వెంకటేశ్వర రావు, పిజే చంద్రశేఖర్ రావు, పిడికిటి సంధ్యాకుమారి ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్, కోశాధికారి వి. చెన్నకేశవ రావు, కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, చాడ వెంకట రెడ్డి, ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె. రజిని, మహిళా సంక్షేమకేంద్రం డైరెక్టర్ జోశ్యభట్ల కల్పన, సభ్యులు బి వి విజయలక్ష్మి, కనపర్తి జ్యోస్న, వి. లలిత, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ నారాయణ మాట్లాడుతూ... చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితోనే సిఆర్ ఫౌండేషన్ను నిర్వహించి అందులో వృద్ధాశ్రమాన్ని, ఎన్ ఆర్ ఆర్ రిసర్చ్ సెంటర్, మహిళా సంక్షేమ కేంద్రం, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను సాధించడం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం సలహా కమిటీ సభ్యులు వృద్ధాశ్రమ వాసులు, మహిళా సంక్షేమ కేంద్రం వృత్తివిద్యా కోర్సుల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# లోత్కుంటలో ప్రజా సమస్యలపై మల్కాజ్‌గిరి కమిషనర్‌ను కలిసిన స్థానిక మాజీ కార్పొరేటర్

**-బస్ షెల్టర్లు, దోమల సమస్య, విద్యుత్ స్తంభాలు, బాక్స్ డ్రెయిన్ పనులపై వినతి**



**అల్వాల్, ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ లోత్కుంట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి మల్కాజ్‌గిరి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి గారిని స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు అత్యవసరంగా అవసరమైన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా లోత్కుంట ప్రాంతంలో సరైన బస్ షెల్టర్లు లేకపోవడం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఎండ, వర్షకాలంలో ప్రయాణికులకు రక్షణ కల్పించేందుకు తక్షణమే బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రాంతంలో పెరుగుతున్న దోమల సమస్య వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం నెలకొంటుందని తెలిపారు. దోమల నియంత్రణ చర్యలను మరింత వేగవంతం చేయాలని కమిషనర్‌ను అభ్యర్థించారు. ఇంకా కొన్ని కాలనీల్లో విద్యుత్ స్తంభాలు (పోల్స్) కొరత ఉండటం వల్ల రాత్రి వేళల్లో చీకటి నెలకొంటూ ప్రజలు భద్రతా సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించారు. కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధి దీపాల సదుపాయం మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా లోత్కుంటలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బాక్స్ డ్రెయిన్ పనులు పూర్తికాకపోవడం వల్ల వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రత్యేకంగా కోరారు. ఈ వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిగణించి, సంబంధిత అధికారులతో చ?

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం:

**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** బూత్ కమిటీలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మద్దతు కోరుతూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్. మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్, రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు, నాయకులు, కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు పాల్గొన్నారు.

# గణితశాస్త్రంలో డాక్టరేట్ సాధించిన మహాలక్ష్మి కచ్చళ్ళ



**అల్వాల్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):** గణితశాస్త్ర రంగంలో ప్రతిభను చాటుకున్న మహాలక్ష్మి కచ్చళ్ళ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (గ్రాష్ట్ర.ణ) డిగ్రీను విజయవంతంగా పొందారు. విశ్వవిద్యాలయం నిర్దేశించిన అన్ని అకాడమిక్ ప్రమాణాలను సమర్థంగా పూర్తి చేసి, ఆమె ఈ ప్రతిష్ఠాత్మక డాక్టరేట్‌ను అందుకున్నారు. "మాగ్నెటోహైడ్రోడైనమిక్ నాన్–న్యూటోనియన్ హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్‌లో హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ (థర్మోఫోరెసిస్ మరియు బ్రౌనియన్ ప్రభావాలతో)" అనే విశిష్టమైన అంశంపై ఆమె తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ పరిశోధనకు డా. పి. శ్రీ రామచంద్ర మూర్తి మార్గదర్శకత్వం అందించారు. మహాలక్ష్మి తన థీసిస్‌ను 2025 నవంబర్ 3న సమర్పించగా, గీతం యూనివర్సిటీ సైన్స్ పాఠశాలలో గణితశాస్త్రం మరియు గణాంకాల విభాగంలో ఈ పరిశోధన పూర్తి చేశారు. 2020--2021 బ్యాచ్‌కు చెందిన ఆమె (రిజిస్ట్రేషన్ నం: 122062104024) ప్రస్తుతం పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసి "అవార్డెడ్" స్థితిని పొందారు. ఈ విశిష్ట విజయంపై ఆమెను అధ్యాపకులు, సహచరులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఎంఎంసీ ఆధ్వర్యంలో బస్తీల్లో వైద్య శిబిరాలు విజయవంతం




ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి మల్కాజ్‌గిరి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 35వ రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు మురికి వాడల్లో విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజలు ఉపయోగించుకొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా నగర వ్యాప్తంగా మొత్తం 16 ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాల్లో 740 మంది ప్రజలు పాల్గొని, ఉచితంగా వైద్య సేవలను వినియోగించుకున్నారు అని పారిశుధ్య అదనపు కమిషనర్ రఘు ప్రసాద్ తెలిపారు ప్రత్యేక నిపుణుల వైద్య బృందాలు ప్రతి శిబిరంలో పాల్గొని, రోగులను పరిశీలించి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు రోగుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తగిన సలహాలు ఇవ్వడంతో పాటు, అవసరమైన ఔషధాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా జ్వరం, జలుబు, రక్తపోటు, షుగర్ వంటి సాధారణ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, వెంటనే చికిత్స అందించారు.

# శంకర్ పల్లి మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యుల పేర్లు ప్రకటించిన చైర్ పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్...



శంకర్ పల్లి; ఏప్రిల్ 09. (ప్రజా జ్యోతి ) శంకర్ పల్లి మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యుల పేర్లను మున్సిపల్ చైర్ పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్ గురువారం ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రత్యేక అనుభవం కలిగిన కేటగిరీ కింద 1. చంగల్ బాలకృష్ణారెడ్డి. 2. ముల్తంకర్ రజని( మణి గార్డెన్), 3. అల్ప సంఖ్యాక కేటగిరి కింద, 4. ఎండి. మహమూద్( గొల్లగు), 5. సౌజియ సుల్తానా లు ఏకగ్రీవంగా కో– ఆప్షన్ సభ్యులుగా కౌన్సిల్ సభ్యులు ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు.

# ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘన విజయశీ

**రామంతపూర్‌లో విద్యార్థుల జోష్ యువత శక్తి ప్రదర్శన**

**రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా ఎన్ఎస్ఐ జెండా ఎగురవేత**

**విద్యార్థి శక్తి -- దేశ భవిష్యత్తుకు నాంది**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన మహమ్మద్ రఫీక్**

**రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి "విద్యార్థుల హక్కుల కోసం ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ ముందుంటుంది" "యువతే దేశ భవిష్యత్తు -- వారి అభివృద్ధే మా లక్ష్యం" రామంతపూర్ రాజీవ్ గాంధీ బొమ్మ వద్ద ఘనంగా జెండా ఆవిష్కరణ భారీగా పాల్గొన్న విద్యార్థులు, యువ నాయకులు ఆధ్వర్యం లో విజయవంతం పవర్ పాయింట్స్ (బాక్స్ స్టైల్)విద్యార్థి హక్కుల కోసం నిరంతర పోరాటంయువతలో రాజకీయ చైతన్యం పెంపు ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి సంకల్పం"విద్యార్థి శక్తి -- దేశ శక్తి! ఎన్ ఎస్ యు ఐ అంటే పోరాటం ఎం ఎస్ యు ఐ అంటే సేవ!"యువత గళం బలం!" ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయి దీపక్ సాయికిరణ్ దత్తు వర్షిత్ శ్రీకాంత్ మనోజ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త భాస్కర్ కేబుల్ అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులు ఎండీ షకీల్ ఎండీ నయీమ్ సూరి ఐకాన్ మధు ఎండీ జాంగిర్ ఎండీ వాజీద్ ఎండీ మొయిన్ పాల్గొన్నారు

# నార్సింగిలో ఫుట్ పాత్ ఆక్రమణలపై జీసిఎంసి అధికారులు కొరడా

**-రోడ్డు కిరువైపులా వందల సంఖ్యలో ఫుట్ పాత్ అక్రమణలు గుర్తింపు**

**-భారీ పోలీసు బందోబస్తు మధ్య 137 ఫుట్ పాత్ ఆక్రమణలు కూల్చివేతలు**

**-ఫుట్ పాత్ ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చేస్తే చర్యలు తప్పవు**

**--నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి ) ఫుట్ పాత్ ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చేస్తే చర్యలు తప్పవని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణ పై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కొరడా గురిపించారు. నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలతో గురువారం నార్సింగి సర్కిల్ ఏసిపి మనోహర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి నార్సింగిలోని ఆర్కే గార్డెన్ నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం వరకు, సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి వైయస్సార్ స్టాచ్ వరకు, రాయల్ ఫంక్షన్ హాల్ నుండి నార్సింగి సర్కిల్ వరకు వందల సంఖ్యలో గుర్తించిన ఫుట్పాత్ ఆక్రమణలు తొలగించేందుకు భారీ పోలీసు బందోబస్తు మధ్య జెసిబి లతో 137 ఫుట్ పాత్ ఆక్రమణలను కూల్చివేశారు. ఫుట్ పాత్ ఆక్రమణలకు కూల్చివేస్తుండగా నిర్మాణదారులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని నిర్మాణాలను పూర్తిగా నీలమట్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాదచారులకు ఇబ్బందులు కలిగేలా పొట్టుపాత ఆక్రమణలు చేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే సహించేది లేదని, కూల్చివేతలు తప్పవు అన్నారు.



# ఘనంగా 'సర్కార్ బాయి' మూవీ ప్రారంభం

## - సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ లో పూజా కార్యక్రమాలు




ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి తెలంగాణ సామాజిక నేపథ్యంతో రాబోతున్న చిత్రం 'సర్కార్ బాయి'. శ్రీరామ్ నిర్మల సాయి కీర్తన హీరోహీరోయిన్లుగా లారా దర్శకత్వంలో రూపొందుతున్న 'సర్కార్ బాయి' చిత్రానికి సికింద్రాబాద్ గణేష్ టెంపుల్‌లో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముహూర్తం కార్యక్రమంలో భాగంగా నిర్మాత తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా దర్శకులు లారా ముహూర్తం షార్ట్ కు డైరెక్షన్ వహించారు ముహూర్తం షాట్‌ను తెలంగాణ ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి దాస్య నాయక్ క్లాప్ కొట్టారు ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కు అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. దర్శకులు లారా మాట్లాడుతూ..1985 సంవత్సరంలో జరిగిన నీటి సంఘటనలు, కుల వివక్షత వంటి అంశాలను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రతిబింబించే కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఆదరణ పొందుతుందనే నమ్మకాన్ని మూవీ యూనిట్ వ్యక్తం చేసింది. ప్రేక్షకులు ఈ సామాజిక కథాంశంతో వచ్చే చిత్రాన్ని ఆదరించాలని డైరెక్టర్ కోరారు మూవీ ముహూర్తం కార్యక్రమానికి వచ్చిన ప్రముఖ దర్శకులు ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగంగా వచ్చే సినిమాలను ఆదరించాలని ఆయన కోరారు ఈ చిత్రంలో హీరోగా శ్రీరామ్ నిమ్మల హీరోయిన్‌గా సాయి కీర్తన నటిస్తున్నారు. ప్రధాన తారాగణంలో బాహుబలి ప్రభాకర్ నాగ మహేష్, దిల్ రమేష్ చలాకీ చంటి, చిట్టిబాబు, శివాని రెడ్డి, నుపూర్ ముఖర్జీ ఆనంద నరసింహారెడ్డి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ బైరాగి రవి చార్వాక మేనేజర్ మధు తదితరులు పాల్గొన్నారు ఇంకా మిగిలిన నటీనటులను త్వరలో ఖరారు చేసి, ఈ నెలలోనే చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. గణేష్ టెంపుల్‌లో నిర్వహించిన ముహూర్తం కార్యక్రమంలో మూవీ టీం సందడి చేయడం ఆకట్టుకుంది ఈ చిత్రానికి నిర్మాత గా తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి దర్శకత్వం లారా మ్యూజిక్ డైరెక్టర్ కె, శివాకాస్టమ్ డిజైనర్ మాధవి నటీనటులు: శ్రీరామ్ నిర్మల(హీరో), సాయి కీర్తన (హీరోయిన్), బాహుబలి ప్రభాకర్, నాగ మహేష్, దిల్ రమేష్, చలాకీ చంటి, చిట్టిబాబు, శివాని రెడ్డి, నుపూర్ ముఖర్జీ, అతిధి, ఆనంద నరసింహారెడ్డి తదితరులు నటించనున్నారని దర్శకులు తెలియజేశారు అశోక్ నిర్వహించనున్నారు




# "సీసీ రోడ్లతో గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి..

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..



శంకర్ పల్లి; ఏప్రిల్ 09.( ప్రజా జ్యోతి) సీసీ రోడ్లు తో గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. లిశంకర్ పల్లి మండల పరిధిలోని గురువారం సంకేపల్లి గ్రామంలో రూ. 20 లక్షలు, మాసాని గూడ గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మౌలిక వసతులు ఎంతో ముఖ్యమని, రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అనుకున్న సమయంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మట్టి రోడ్డు లేకుండా సీసీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి సర్పంచ్ దేశ్ పాండే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాసాని గూడ సర్పంచ్ బద్రి అర్చన ప్రభు గౌడ్, మాజీ సర్పంచ్ సంజి సత్తయ్య, నాయకులు చేకూర్త గోపాల్ రెడ్డి, బొల్లారం వెంకటరెడ్డి, నరేందర్ రెడ్డి, గోపాల్, శంకరయ్య, సంకేపల్లి ఉపసర్పంచ్, ఉప్పరి రవీందర్ సాగర్, మాసాని గూడ ఉపసర్పంచ్ భూలక్ష్మి, వార్డు సభ్యులు, కవ్వ గూడ మల్లేష్, గోవర్ధన్, ప్రసాద్, మహేందర్, రఘునందన్, గ్రామ సీనియర్ నాయకులు బి సత్తయ్య ఉప్పరిశ్రీనివాస్, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ డివిజన్ లో 27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన: మాజీకార్పొరేటర్ బన్నాల గీత కార్పొరేటర్ను అభినందించిన బస్తీవాసులు

**ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** బీరప్ప గడ్డ డివిజన్ లో తేనె లక్ష్మీనరసింహ ఆలయం పక్కన వీధిలో సత్యనారాయణ కిరాణా షాప్ పక్కన వీధిలో 27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగ రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారి కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల



ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, ఎద్దుల కొండల్ రెడ్డి, గోపు ఆనంద్, ఇంద్రసేనారెడ్డి,ముద్ధం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బీరప్ప గడ్డ బాలు,శ్యామ్,బంటి గౌడ్, బస్తీ వాసులు సత్యనారాయణ, రాజ్,గణేష్ పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ ను అరెస్ట్ చేసిన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ సిబ్బంది



**హైదరాబాద్ ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి ) :** సికింద్రాబాద్ రైల్వే పోలీస్ సిబ్బంది సంయుక్తంగా పనిచేసి ఒక చైన్ స్నాచర్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు అన్నపు రెడ్డి శ్రీనివాస రెడ్డి రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది స్వాధీనం సుమారు రూ. 6.75 లక్షల విలువైన 45 గ్రాముల బంగారు ఆభరణాలునిందితుడు షేర్ మార్కెట్ నష్టాలు,ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని, సులభంగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. 2,3, ఏప్రిల్ తేదీల్లో కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మహిళల గొలుసులు లాక్కొని, నెమ్మదిగా కదులుతున్న రైలు నుంచి దూకి పరారయ్యాడు. 9 ఏప్రిల్ ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నం. 4 వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు కేసుల్లో తన నేరాలను అంగీకరించాడు. ఈ ఆపరేషన్‌ను ఎస్ హెచ్ ఓ సాయి ఈశ్వర్ గౌడ్, ఎస్ ఐ ఆర్ పి సుబ్బారెడ్డి, మాధవ్ నేతృత్వంలోని జి ఆర్ పి బృందం, ఆర్ పి ఆఫ్ అధికారులతో కలిసి విజయవంతంగా పూర్తి చేసింది. రైల్వే భద్రతా అధికారుల పనితీరును ఉన్నతాధికారులు అభినందించారు. ప్రయాణికులకు రైల్లో ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాలు జాగ్రత్తగా ధరించాలని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సైబరాబాద్ పోలీస్ సహకార సంస్థ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశం

## - నిర్వహించిన సైబరాబాద్ సిపి డాక్టర్ రమేష్ ఐపిఎస్



**శేరిలింగంపల్లి,09 (ప్రజా జ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ సర్వసభ్య సమావేశం బుధవారం కమిషనరేట్ ఆడిటోరియం లో సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంట్ సైబరాబాద్ సీపీ డా. ఎమ్. రమేష్,అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో సెక్రటరీ ఎస్ బీ ఏడీసీపీ ఎస్. రవికుమార్ స్వాగతోపన్యాసం ఇస్తూ ఇట్టి సొసైటీ 1951 వ సంవత్సరం లో హైదరాబాద్ రూరల్ జిల్లా నందు ఏర్పాటు చేసారని, 10 రూపాయలతో మొదలుకొని దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు 100 కోట్ల టర్నోవర్ కు చేరినది అని తెలిపారు. ఉపాధ్యక్షులు అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ... గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ కార్యకలాపాలు,సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కాలంలో 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ. 43,09,25,000 రుణాలను అందించామని తెలిపారు. అలాగే చనిపోయిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని, 93 మంది సభ్యులకు చెందిన 105 మంది పిల్లలకు రూ. 9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు ఇచ్చామని పేర్కొన్నారు. వీటితో పాటు మరణించిన నలుగురు సభ్యులకు సంబంధించిన రూ. 9,87,864 రుణాన్ని పూర్తిగా మాఫీ చేసినట్లు ఆమె వెల్లడించారు. సిపిసిసిఎస్ అధ్యక్షులు, సైబరాబాద్ సీపీ డా. ఎమ్. రమేష్ మాట్లాడుతూ.. సైబరాబాద్ పోలీస్ సిబ్బంది,వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సిపిసిసిఎస్ పనితీరును ప్రశంసిస్తూ,రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ సంస్థ అత్యంత పారదర్శకంగా,దిగ్విజయంగా నడుస్తోందని కొనియాడారు. సభ్యుల పొదుపు,ఆర్థిక భద్రత విషయంలో సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. సొసైటీకి వచ్చిన ఇన్కమ్ టాక్స్ నోటీసుల విషయంలో ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకుంటామని,ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కోశాధికారి జి. మల్లేష్ ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ 13 శాతం డివిడెండ్ ప్రకటించి తీర్మానాలను ప్రవేశపెట్టగా, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుండి టి. రమాదేవి ల హాజరై సంస్థ కార్యకలాపాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి,ఐపీఎస్,అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్,కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం,సైబరాబాద్ సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ –1 రంజన్ రతన్ కుమార్,వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి** జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సమాజానికి నిష్పక్షపాత సమాచారాన్ని అందించే జర్నలిస్టులు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ ముందుకు రావడం చాలా సంతోషమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఆర్థిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలలో కాప్రా ప్రెస్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా సమాజానికి నాల్గవ స్థంభంగా నిలుస్తుందని, జర్నలిస్టుల అభివృద్ధి ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విటల్ నాయక్, బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు టిల్లు యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్య రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వెంకటాచలం, సంపత్ రావు, కె. ఉమా శ్రీధర్, సోమేష్ నాయుడు, రాజు యాదవ్, మురళీ దేవ్ గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు యాపాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ, మాజీ కోశాధికారి యాటరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ డివిజన్ లో 27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన: మాజీకార్పొరేటర్ బన్నాల గీత

## - కార్పొరేటర్ను అభినందించిన బస్తీవాసులు



**ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** బీరప్ప గడ్డ డివిజన్ లో తేనె లక్ష్మీనరసింహ ఆలయం పక్కన వీధిలో సత్యనారాయణ కిరాణా షాప్ పక్కన వీధిలో 27 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగ రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారి కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, ఎద్దుల కొండల్ రెడ్డి, గోపు ఆనంద్, ఇంద్రసేనారెడ్డి,ముద్ధం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బీరప్ప గడ్డ బాలు,శ్యామ్,బంటి గౌడ్, బస్తీ వాసులు సత్యనారాయణ, రాజ్,గణేష్ పాల్గొన్నారు.

# ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. గురువారం గాంధీ భవన్ నందు డిసిసి అధ్యక్షులు చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి నేతృత్వంలో జరిగిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీచందర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,డిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జ్యోతి భీమ్ భరత్,ఇతర రాష్ట్ర నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు తగవు

**-దేశ సమగ్రతకు భంగం కలిగించే వ్యాఖ్యలు వద్దు**
**-బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి):** ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు చేయడం తగదని, దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయవద్దని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి సూచించారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో విశేష సేవలు అందించిన సంస్థలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఆర్ఎస్ఎస్ దేశభక్తి, సేవా భావంతో సమాజానికి ఎన్నో దశాబ్దాలుగా సేవలందిస్తున్నదని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం తగదని, ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేయడం నాయకులకు తగదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం భాజపా కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ప్రజలు ఖండిస్తారని తెలిపారు. ఇకపై దేశభక్తి, జాతీయ భావజాలాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేస్తే భాజపా తరఫున తగిన విధంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. సమావేశంలో అశోక్ చంద్రశేఖర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గణేష్ పాల్గొన్నారు.

# బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**-కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్**



**బాలానగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :**వేసవి ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ రమేష్ రెడ్డి, ఐపీస్ పిలుపు మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీస్ పేర్కొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసినా తాగునీటి కేంద్రాన్ని డీసీపీ రితిరాజ్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తోకలసి గురువారం ప్రారంభించారు. సైబద్రాబాద్ పోలీస్ శాఖ తరపున బాలానగర్ పోలీస్ సిబ్బంది చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని డీసీపీ అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చలివేంద్రాలతో బాటసారుల దాహార్తి తీరుతుందని, సేవాదృక్పథంతో పోలీసులు ముందుకు వెళ్లి సమాజంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రజలు ఎండలో తిరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# కాటేదాన్ పారిశ్రామికవాడలో నకిలీ ఆహార పదార్థాల కంపెనీలపై మైలార్దేవుపల్లి పోలీసుల దాడులు

మారుతి ఫుడ్స్, ఇండియన్ బేకరీ అండ్ స్వీట్ హౌస్, కృష్ణ ఫుడ్ ప్రొడక్ట్స్, బిఎస్ ఫుడ్ ప్రొడక్ట్స్ కంపెనీలపై ఏకకాలంలో దాడులు

భారీగా నకిలీ ఆహార పదార్థాలు, ముడి సరుకులు గుర్తింపు

2 లక్షల విలువ చేసే కల్తీ, నాసిరకం పదార్థాలు స్వాధీనం

నలుగురు కంపెనీ యజమానులు అరెస్టు, కేసులు నమోదు

నకిలీ ఆహార పదార్థాలు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

-- మైలార్దేవుపల్లి సిఐ సత్యనారాయణ గౌడ్







**రాజేంద్రనగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** నకిలీ ఆహార పదార్థాలు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని మైలార్దేవుపల్లి సిఐ సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేస్తున్న నాలుగు కంపెనీలపై మైలార్దేవుపల్లి పోలీసులు దాడులు నిర్వహించిన ఘటన కాటేదాన్ పారిశ్రామిక వాడలో చోటుచేసుకుంది. మైలార్దేవుపల్లి సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కాటేదాన్ పారిశ్రామిక వాడలో మారుతి ఫుడ్స్ పేరుతో సత్యజీ కుర్కురే, పోలో రింగ్సు అపరిశుద్ధ వాతావరణంలో తయారు చేస్తున్నట్లు గుర్తించారు. కంపెనీ నుంచి 15 వేల విలువైన సరుకులను స్వాధీనం చేసుకున్నారు. మైలార్దేవుపల్లి చౌరస్తాలో ఇండియానా బేకరీ అండ్ స్వీట్ హౌస్ పేరుతో ఆతర్ రెహమాన్ నిర్వహిస్తున్న దుకాణంలో కుళ్లిపోయిన పదార్థాలతో స్వీట్లు, బేకరీ ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బేకరీ నుంచి 15 వేల విలువైన ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మీగూడలో కృష్ణ ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో కృష్ణారాణి దాస్ మిక్సర్ పరిశ్రమను ఏర్పాటు చేసి, ఎలాంటి అనుమతులు లేకుండా రసాయనాలు ఉపయోగించి మిక్సర్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కృష్ణ ఫుడ్ ప్రొడక్ట్స్ నుంచి 10 వేల విలువైన సరుకును స్వాధీనం చేసుకున్నారు. అలాగే లక్ష్మీగూడలోనే బిఎస్ ఫుడ్స్ పేరుతో మిల్ మేకర్స్, నల్లీలు, పాపడాలు, రింగ్స్ తయారు చేస్తున్న కేంద్రంపై దాడి చేసి, సుమారు 1.50 లక్షల విలువైన సరుకులను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ ఆహార పదార్థాలు తయారు చేస్తున్న నలుగురు యజమానులు సత్య జి, అథర్ రెహమాన్, కృష్ణ రాణి దాస్, బల్వంతరావు లను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసి చేసినట్లు పోలీసులు తెలిపారు. మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా నకిలీ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నట్లు తెలిస్తే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సిఐ సత్యనారాయణ గౌడ్ సూచించారు.

# హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**- హెల్త్ వీక్ కార్యక్రమంలో వ్యాధులపై అవగాహన**
**- ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ**




**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి)** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా హయత్ నగర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సూపరిండెంట్ డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో హెల్త్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ పాపారావు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో నివసించే ప్రజలకు తెలియజేసేందుకు ఎయిడ్స్, హెపటైటిస్, సిఫ్లిస్, గనేరియా వంటి పలు వ్యాధులపై ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి కుంట్లూరు రోడ్డులో బ్యానర్ ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పాపారావు, సూపరిండెంట్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లకు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించేలా అవగాహన కల్పించామన్నారు. దీనిపై ప్రజలందరూ జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, డాక్టర్ పురుషోత్తం, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలి

**-ప్రమాదం జరిగితే హెల్మెట్ లేకుంటే ప్రాణ నష్టం జరిగే అవకాశం**
**-శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ సూచించారు. గురువారం శంషాబాద్ లోని హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ వాహనాలను తనిఖీలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ చేసేవారితో పాటు వెనకాల కూర్చున్న వారు కూడా ఇద్దరు తప్పనిసరిగా ఎలిమెంట్లు ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోతే ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్ర గాయాలు జరిగే ప్రాణా నష్టం సంభవించవచ్చున్నారు. హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఇది ట్రాఫిక్ నియమాల ప్రకారం తప్పనిసరి, మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ట్రాఫిక్ నియమాలకు విరుద్ధమని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల మీకు, ఇతరుల వాహనదారులకు, పాదచారుల ప్రాణాలకు హాని కలిగే ప్రమాదం ఉందన్నారు. దీన్నిదృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ వాహనాలు నడపాలని సిఐ ప్రమోద్ కుమార్ తెలియజేశారు.



# వంద ఎకరాల అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోండి

**అక్రమాలకు నిలయంగా నిలుస్తున్న ఉద్దెమర్రి శిల్పా వెంచర్**

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండీ**

**అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు**



**శామీర్ పేట్, ఏప్రిల్ 09,(ప్రజాజ్యోతి)**మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లో రియల్ మాఫియా జోరుగా సాగుతుంది. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు వేస్తూ నిబంధనలను తుంగలో తొక్కేస్తూ, ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయం గండీ కొడుతున్నారు. తాజాగా మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులకు సమర్పించిన ఫిర్యాదులు ఈ అక్రమ ఉదంతాలు బట్టబయలు చేస్తున్నాయి.

**నిబంధనలకు విరుద్ధంగా 'శిల్పా వెంచర్' అక్రమాలు?**

ఉద్దెమర్రి వార్డు పరిధిలోని సర్వే నెం. 96 లో సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూమిలో 'శిల్పా వెంచర్' పేరుతో కొనసాగుతున్న అక్రమ లేఅవుట్ కలకలం రేపుతోంది. దీనిపై 8వ వార్డు కౌన్సిలర్ లత వెంకటేశంతో, పాటు 9వ వార్డు కౌన్సిలర్ పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ రాజిగళ్ళ లత భూపాల్ మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.




**వ్యవసాయ భూమిలో అక్రమంగా ప్లాట్లు :**

హెచ్ఎండిఏ లేదా మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే ఇక్కడ ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. ఈ భూమి కన్జర్వేషన్ జోన్ పరిధిలోకి వస్తుందని, ఇక్కడ వెంచర్లు వేయడం చట్టవిరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యవసాయ భూమిని అక్రమంగా ప్లాట్లుగా మార్చడమే కాకుండా, భారీ ఎత్తున చెట్లు నరికివేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. కౌన్సిలర్లు ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించిన మున్సిపల్ అధికారులు, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారి విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఫిర్యాదు పత్రాలపై అధికారుల సంతకాలు మరియు మార్కింగ్‌లు ఉండటంతో, త్వరలోనే ఈ అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్ లు నడిచే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ప్రజా ప్రతినిధులే స్వయంగా రంగంలోకి దిగి అక్రమాలను ప్రశ్నిస్తుండటంతో, ముదుచింతలపల్లిలో రియల్ ఎస్టేట్ దారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ఈ విలువైన భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# పులి సందీప్ గౌడ్ జన్మదినం సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ ఆశీర్వాదం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి )**జీడిమెట్ల డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులి సందీప్ గౌడ్ జన్మదిన సందర్భంగా షాపూర్ నగర్ లోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ నివాసంలో కలిసి ఆశీర్వాదాం తీసుకున్నారు కూన శ్రీనివాస్ గౌడ్ పులి సందీప్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు.. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుకు సాగాలని దీవించారు...

# కొండాపూర్ లో 100 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**-ఆరోగ్య, వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ జిల్లా ఆసుపత్రి లో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబ సంక్షేమ ,సైన్స్ ఉ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా, డి ఎం హెచ్ ఓ లలిత దేవి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్,నార్నె శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపనం తర్వాత.. కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,చైర్మన్ గాంధీ సందర్శించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం



నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు,పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,అన్ని హంగులతో ,సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని,నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం..!

**- సర్పంచ్ గోవు అంజమ్మ**



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ అన్నారు. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో లబ్ధిదారులు ఎరుకలి నర్సమ్మ బుచ్చయ్య ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ అంజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు ఇళ్లు కట్టేందుకు ప్రభుత్వం నుండి ఐదు లక్షలు రూపాయలు సహాయంగా అందిస్తున్నారని, ఇళ్లు లేని నిరుపేదలకు వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నవపేట రవీంద్ర గౌడ్, గోవు రవి కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ

**-- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం**

**సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**-- ఈ-శ్రమ కార్డులు పంపిణీ, చల్లివేంద్రం ప్రారంభం**

**అల్వాల్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి )**అల్వాల్ మచ్చ బొల్లారం ప్రాంతంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు లేబర్ కార్డులు మరియు ఈ-శ్రమ కార్డులను అందజేశారు. అలాగే సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. లేబర్ కార్డులు కలిగి ఉంటే కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన కార్మికుడు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లేబర్ కార్డుల ద్వారా కార్మికులకు వివిధ రకాల ఆర్థిక సహాయం అందుతుందని ఆయన వివరించారు. ఆడపిల్లల వివాహానికి రూ. 30,000, ప్రసూతి సమయంలో రూ. 30,000, సహజ మరణానికి రూ. 2,000, ప్రమాద మరణానికి రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని



తెలిపారు. అదేవిధంగా, సురేష్ సేవా సమితి ద్వారా గత 26 సంవత్సరాలుగా వేసవికాలంలో చల్లివేంద్రం నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న నార్ల సురేష్ గారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్మికుల సంక్షేమం కోసం తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, వారి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశయ మరియు అక్షిత ఫౌండేషన్ సహకారంతో పేద కార్మికులకు స్వంత ఖర్చులతో లేబర్ కార్డులు చేయించిన నార్ల సురేష్ గారిని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల సంక్షేమంపై అవగాహన పెంపొందించడంతో పాటు వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు చేరువయ్యాయని నిర్వాహకులు తెలిపారు.

# నేడు తలకొండపల్లిలో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**తలకొండపల్లి ఏప్రిల్09 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం నేడు మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందని తలకొండపల్లి తహసీల్దారు కే. రమేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 84మంది లబ్ధిదారులకు రాష్ట్రప్రభుత్వం నుండి కల్యాణ లక్ష్మీ చెక్కులు మంజూరు చేయబడిందని అ చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతులు మీదుగా నేడు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండలం కేంద్రానికి సమీపంలోని దేవికి గార్డెన్స్‌లో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులందరు హాజరై తమ చెక్కలను పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు హాజరుకావాలని తహసీల్దారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖర్గే వ్యాఖ్యలపై అల్వాల్‌లో బీజేపీ ఆగ్రహం

**-- దిష్టిబొమ్మ దహనం**

**ఆర్ఎస్ఎస్, బీజేపీపై వ్యాఖ్యలపై నిరసన**



**అల్వాల్ ఏప్రిల్ 9( ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ ఐ జి స్టాచ్యూ వద్ద రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. మల్లికార్జున్ ఖర్గే తన ప్రసంగంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరియు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిద్ధాంతాలను "విషపూరిత పాము"తో పోల్చిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ అల్వాల్‌లో బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అల్వాల్ సర్దుల్లో ఖర్గే గారి దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో బీజేపీకి చెందిన స్థానిక నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, దేశ రాజకీయ సంస్కృతిని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న బీజేపీ మరియు సమాజ సేవలో ముందున్న ఆర్ఎస్ఎస్‌పై ఇలాంటి అసభ్య వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజలు సహించరని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం శాంతియుతంగా జరిగినప్పటికీ, పాల్గొన్నవారి ఆగ్రహం స్పష్టంగా కనిపించింది. "ఖర్గే క్షమాపణ చెప్పాలి" అంటూ నినాదాలు చేస్తూ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే మరింత తీవ్రంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మొత్తంగా, ఈ ఘటనతో అల్వాల్ ప్రాంతంలో రాజకీయ వేడి పెరిగింది. బీజేపీ కార్యకర్తలు ఐక్యంగా స్పందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం విశేషంగా నిలిచింది.

# చెట్ల కొమ్మలు తొలగింపు

**-మాజీకార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తక్షణ స్పందన**





**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 09.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్--2లో చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లపై, ఇళ్లపై ప్రమాదకరంగా వాలిపోయి ఉండటంతో స్థానిక నివాసి మోహన్ రావు ఈ సమస్యను మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను తెలుసుకున్న వెంటనే ముద్దం నరసింహ యాదవ్ స్పందించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ గణేష్‌కు సమాచారం ఇచ్చి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణేష్ సిబ్బందితో కలిసి వాహనం ఏర్పాటు చేసి అక్కడికి చేరుకుని చెట్ల కొమ్మలను కట్ చేయించారు. మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్వయంగా బృందంతో కలిసి అక్కడ ఉండి పనులను పర్యవేక్షించారు. చెట్ల కొమ్మలు తొలగించడంతో ప్రమాదం తప్పిందని మల్లికార్జున్ నగర్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ముద్దం నరసింహ యాదవ్‌కు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మొయినాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా అందజేత**



**మొయినాబాద్: ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు నక్క సత్తయ్య యాదవ్, వడ్డే శేఖర్, సిరిగిరి యశోదలకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఇలాంటి పథకాలు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎం సహాయనిధి ద్వారా అత్యవసర వైద్య ఖర్చులకు, కల్యాణలక్ష్మి ద్వారా పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ తహసీల్దార్ గౌతం కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, సర్దానగర్ వైస్ చైర్మన్ బోడ జంగయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు షాబాద్ దర్శన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, పట్నం రాంరెడ్డి, రామకృష్ణ గౌడ్, గడ్డం వెంకట్ రెడ్డి, పడమటి మమతా మోహన్ రెడ్డి, మద్యపాగు మహేష్, బొక్కా వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు బంధి అనిల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం లబ్ధిదారులు ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వేదాద్రి ఆలయానికి రూ. 3కోట్ల రూపాయల మంజూరుపై హర్షం



**తలకొండపల్లి ఏప్రిల్09 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ సమీపంలో ఎత్తైన ప్రదేశంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 3కోట్లు మంజూరుపై గ్రామస్థులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి అధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిల చిత్ర పటాలకు గ్రామస్థులు బుధవారం పాలభీషేకం చేసారు. వెల్జాల్ గ్రామంలో వెలసిన వేదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, టూరిజం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చిత్ర పటాలకు పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ.. వేదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి తరువాత అంత గొప్ప పుణ్యక్షేత్రం వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చెందుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యాటక శాఖ ద్వారా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేసిన జూపల్లి కృష్ణారావుకు వెల్జాల్ గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం చేయటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటీసీ అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ బోయ నర్సింహ, అజీజ్, నాయకులు అశోక్ బాబు, వెంకట్ రెడ్డి, జంగయ్య, లింగం యాదవ్, ఏ. రవిందర్ గౌడ్, కల్వకోలు శ్రీనివాస్, మల్లేష్, వద్దే రాజు, పుల్జాల విష్ణు, బయ్యారవి కుమార్, బి. బాలస్వామి, బొల్లు వెంకటయ్య, సయిద్, తహరధిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# షాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- చెక్కుల పంపిణి చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య**

**- రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**



**షాబాద్ ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని పలు గ్రామాల ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాల ద్వారా నిరంతరం అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 32 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 10,99,000/- విలువ గల చెక్కులను, అలాగే 30 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులకు రూ. 30,03,480/- విలువ గల చెక్కులను అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పథకాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు గొప్ప సహాయంగా నిలుస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి చంద్రశేఖర్, అశోక్, జంగయ్య, నర్సింలు, రవీందర్, అధికారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోహనకృష్ణ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- సీఎంఆర్ఎఫ్ ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**32 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేత**

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 08 ప్రజాజ్యోతి:** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలానికి చెందిన 32 మంది లబ్దిదారులకు రూ 12,23,000ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా, ఎమ్మెల్యే గురువారం వాటిని లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు అనేక రకాల పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూర్చుతుందని అన్నారు. ప్రమాదాల వల్ల అనారోగ్యం వల్ల ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న వారు, సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని సాయాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, మార సురేష్, బాలకోటి నాయక్, వస్పరి కుమార్, పాండాల శ్రీనివాస్, దాసరమోని అశోక్, రాజేష్ నాయక్, రాకేష్



# జీవితాన్ని గెలిపించే విద్య కావాలి

**- శ్రీనివాసన చంద్రశేఖర్**
**- చిన్నతనం నుంచే రోడ్డు నియమాలు పాటించాలి**
**- ఎస్సైలు తేజశ్రీ, శిరీష**
**- సిల్వర్ డేల్‌లో 'సమారోహ్' సందడి**





**చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**మార్కులకే పరిమితం కాకుండా జీవితాన్ని గెలిపించే విద్యను అలవరుచుకోవాలని, క్రమశిక్షణతో పాటు భద్రతా అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి అవసరమని వక్తలు సూచించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని సిల్వర్ డేల్ స్కూల్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన 'సమారోహ్' వేడుక ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసన చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, చదువు పట్ల లోతైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై అప్రమత్తంగా ఉంటూ, వారిని నిరంతరం ప్రోత్సహించాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన జీవనశైలే ఉన్నత శిఖరాలకు దారి తీస్తుందని తెలిపారు.ఎస్సైలు శిరీష, తేజశ్రీ మాట్లాడుతూ..చిన్నతనం నుంచే రోడ్డు భద్రత నియమాలను పాటించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డుపై నడిచేటప్పుడు, వాహనాల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండటం ప్రాణ రక్షణకు అత్యంత అవసరమన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. విద్యతో పాటు వ్యక్తిగత భద్రత, సామాజిక స్పృహ కలిగి ఉండటమే నిజమైన విజయమని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోనా చారి, ప్రిన్సిపల్ సునీత రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# షాబాద్ ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఐ పార్టీ శ్రేణులు

**ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఐ పార్టీ**
**పార్టీ కోసం ప్రాజెలే విరాళాలు**
**షాబాద్ మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం**
**ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**షాబాద్ ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి )** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండల పరిధిలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య అక్కడికి వచ్చిన సాధారణ ప్రజలను సిపిఐ పార్టీ కరపత్రాలు ఇచ్చి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని సిపిఐ పార్టీకి విరాళాలు ఇవ్వాలని కోరగా స్వచ్ఛందంగా పోరాడే పార్టీకి మా అండ దండ ఎప్పుడు ఉంటుందని ప్రజలు విరాళాలు ఇచ్చి సహకరిస్తున్నారు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య గారు తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా నిత్యవసర ధరలు డీజిల్ పెట్రోల్ వంటగ్యాసర్లు పెంచి సామాన్య ప్రజలు ఉద్యోగ కార్మికుల బ్రతుకులను ఆగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ఒక రాజకీయ పోరాట కార్యక్రమాన్ని ఆయన తెలిపారు రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల మీద పేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించి వాళ్ళని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు సిపిఐ తీసుకున్న ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు ఆదరిస్తున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈరోజు షాబాద్ మండలంలో ఇంటింటి కార్యక్రమంలో ఈరోజు విరాళాలు 21705/- రూపాయలు ప్రజలు విరాళాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి గారు సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ప్రవలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, సిపిఐ సీనియర్ నాయకులు నక్కలి జంగయ్య, తూరపాటి రఘురాం, మల్కీ మధు, ఆనందం, రుక్కయ్య, సహాయ కార్యదర్శులు రాములు నర్సింలు తదితరులు.

# ఘనంగా కలాషా ఫైన్ జ్యువెల్స్ 9వ వార్షికోత్సవం

**- వైభవంగా 'ది క్వీన్స్ ఛాయిస్' కలెక్షన్ ఆవిష్కరణ..**
**- కస్టమర్ల కోసం భారీ ఆఫర్లు ప్రకటించిన నిర్వాహకులు**



**బంజారాహిల్స్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి) :** దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఆభరణాల బ్రాండ్‌గా వెలుగొందుతున్న, క్యాప్స్ గోల్డ్‌కు చెందిన 'కలాషా ఫైన్ జ్యువెల్స్' తన 9వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లోని తమ షోరూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు మరియు ప్రముఖ కస్టమర్ల సమక్షంలో సరికొత్త "ది క్వీన్స్ ఛాయిస్" కలెక్షన్‌ను అత్యంత వైభవంగా ఆవిష్కరించారన్నారు. ఈ తొమ్మిదేళ్ల ప్రయాణంలో తమకు అండగా నిలిచిన కస్టమర్ల కోసం ఈ సంస్థ మే 30 వరకు ప్రత్యేక ఇన్–స్టోర్ ఎగ్జిబిషన్‌తో పాటు అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. ఇందులో భాగంగా బంగారం, డైమండ్ మరియు జడౌ ఆభరణాలపై 100 శాతం మేకింగ్ ఛార్జీల మినహాయింపు ఇవ్వడం విశేషం. అంతేకాకుండా, ప్రతి క్యారట్ డైమండ్‌ను కేవలం రూ. 46,999 ధరకే అందిస్తూ, జడౌ ఆభరణాల వాల్యూ ఎడిషన్ పై 100 శాతం వరకు, ఇతర బంగారు ఆభరణాలపై 10 శాతం వరకు తగ్గింపును సంస్థ ప్రకటించింది. మధ్యతరగతి వినియోగదారుల కోసం 'స్వర్ణ కళశం' సేవింగ్స్ స్కీమ్ మొదటి వాయిదాపై 50 శాతం రాయితీని కూడా కల్పించిందన్నారు. సరికొత్తగా విడుదల చేసిన "ది క్వీన్స్ ఛాయిస్" కలెక్షన్ గురించి డైరెక్టర్ చందా ఆషిక గుప్తా మాట్లాడుతూ, నేటి తరం మహిళల స్వతంత్ర ఆలోచనలను ప్రతిబింబించేలా ఈ కలెక్షన్‌ను రూపొందించాం" అని తెలిపారు. సంస్థ డైరెక్టర్లు శ్రీనివాస్ చందా మరియు సుధీర్ చందా మాట్లాడుతూ, తమ నాణ్యత, వినూత్న డిజైన్లు మరియు మెరుగైన సేవలతో జ్యువెలరీ రంగంలో విశ్వసనీయ బ్రాండ్‌గా కొనసాగుతామని వారు పునరుద్ఘాటించారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన మండల కేంద్రంలో ర్యాలీ



**తలకొండపల్లి ఏప్రిల్09 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలకొండపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము హెల్త్ వీక్ లో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి యొక్క అవగాహనపై ర్యాలీని డాక్టర్ స్నేహా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ ర్యాలీలో తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి,ఎంపీడీవో శ్రీకాంత్,ఎస్ఐ శేఖర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ స్నేహా మాట్లాడుతూ...ఎయిడ్స్ అంటే అక్వైర్డ్ ఇమ్యునో డిఫిసియన్సీ సిండ్రోమ్ అని,ఇది హెచ్.ఐ.వి వైరస్ వలన వస్తుంది అని,ఇది ఒక వైరస్ వ్యాధి అని,ఈ వ్యాధి సోకిన వారిలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని డాక్టర్ స్నేహా చెప్పారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు,కారణం లేకుండా బరువు తగ్గడం,తరచుగా జ్వరం రావడం,చెమటలు రావడం,సోషరశ గ్రంధులువాచి ఉండటం,తరచూగా విరేచనాలు రావడం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం,శరీరంపై తెల్లని పూత వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. వ్యాధి రాక ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. సురక్షితమైన సెక్స్ పద్ధతులు అనుసరించడం,రక్త మార్పిడి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం, సూదులు,సిరంజులు పంచుకోకపోవడం,వ్యక్తిగత వస్తువులు పంచుకోకపోవడం ,హెచ్ఐవి పరీక్ష చేయించుకోవడం వట్టి జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ స్నేహా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలకొండపల్లి పిహెచ్‌సి సిబ్బంది ఉన్నారు

# మైలాపూర్ ఎన్నికల ప్రచారతీరుపై చర్చించిన డా. పద్మ వీరపనేని



**జూబ్లీహిల్స్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి) :** మైలాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల ప్రచార తీరుపై చర్చించిన డాక్టర్ పద్మ వీరపనేని. తమిళిసై సౌందరరాజన్ చెన్నైలోని మైలాపూర్ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా బీజేపీ మహిళమోర్చ జాతీయ నాయకురాలు, బీజేపీ మహిళమోర్చ తమిళనాడు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి డాక్టర్ పద్మ వీరపనేని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైలాపూర్ నియోజకవర్గంలో మహిళలతో కలిసి జరుగుతున్న ఎన్నికల ప్రచారంపై చర్చించారు.

# హై-లెవల్ డిప్లొమాటిక్ విందులో పాల్గొన్న 9వ నిజాం రౌనక్ యార్ ఖాన్



**జూబ్లీహిల్స్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి) :** ఆసఫ్ జాహీ వంశానికి చెందిన 9వ నిజాం హిజ్ హైనెస్ రౌనక్ యార్ ఖాన్ న్యూ ఢిల్లీలోని స్పానిష్ రెసిడెన్స్‌లో స్పెయిన్ రాయబారి హి. ఇ. జువాన్ మార్చ్ ఆంటోనియో ఆతిథ్యమిచ్చిన అధికారిక విందులో పాల్గొన్నారని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విందు యునైటెడ్ నేషన్స్ అలయన్స్ ఆఫ్ సివిలైజేషన్స్ హై రిప్రెజెంటేటివ్ హి. ఇ. మిగెల్ ఆంజెల్ మొరాటినోస్ గౌరవార్థం నిర్వహించబడిందన్నారు. ఈ కార్యక్రమానికి దౌత్య, సాంస్కృతిక మరియు ప్రజా రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై, అంతర్జాతీయ సహకారం మరియు గ్లోబల్ అంశాలపై చర్చలు జరిపారు. హి. హెచ్. రౌనక్ యార్ ఖాన్‌కు ప్రత్యేక గౌరవం కల్పించబడగా, హై రిప్రెజెంటేటివ్ కుడి వైపున ఆసనం కల్పించడం ఆయన ప్రాధాన్యతను ప్రతిబింబించిందన్నారు. ఈ విందులో అంతర్జాతీయ సహకారం, సాంస్కృతిక మార్పిడి, గ్లోబల్ సమగ్రతపై చర్చలు సాగాయి. ఈ సమావేశం దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి మరియు పరస్పర అవగాహన పెంపొందించడానికి వేదికగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా హి. హెచ్. రౌనక్ యార్ ఖాన్‌ను తదుపరి చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు అక్కడే కొనసాగాలని మరియు సంబంధిత వ్యక్తులను ఆహ్వానించాలని కోరారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి )**షాబాద్ లో దండు వెంకటేశం జ్ఞాపకార్థం చలివేంద్రం ఆయన కుమారుడు దండు రాహుల్ గుప్తా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా చలివేంద్రం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి కాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం కోసం ఈ కార్యక్రమం చేపట్టిన షాబాద్ ఉప సర్పంచ్ దండు రాహుల్ గుప్తా ను అభిందించారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఇతర సర్పంచులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులకు బంద్... కౌకుంట్లలో కఠిన నిర్ణయం!




**చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గురువారం మహిళా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సమావేశంలో సర్పంచ్, సెక్రటరీ అధ్యక్షతన ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దాని వల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక సమస్యలు పెరిగి, కొంతమంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పేర్కొంటూ, ఈ పరిస్థితిని అరికట్టాలనే ఉద్దేశంతో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి మద్యం అమ్మిన వారిపై రూ. 1 లక్ష జరిమానా, కొనుగోలు చేసిన వారిపై రూ. 50 వేల జరిమానా విధించనున్నట్లు ప్రకటించారు. అలాగే, అక్రమ విక్రయాలను గుర్తించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 10,000 బహుమతి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, సెక్రటరీ సునీత, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో గ్రామ ప్రజలకు మేలు

**- వార్డ్ కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్**



**చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** రామన్నగూడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నట్లు 10వ వార్డ్ కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ తెలిపారు. కౌన్సిలర్ దయాకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు చేపట్టి, అవసరమైన వారికి వైద్యుల సూచనలు, ఉచిత మందులు అందజేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని సేవలు పొందారు. కౌన్సిలర్దయాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా పేద ప్రజలకు మంచి ఉపయోగం కలిగిందని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బి సి జన జాగరణ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**- బీసీలంతా సంఘటితం అవుదాం రాజ్యాధికారాన్ని చేపడుదాం**

**- గునగంటి చంద్రశేఖర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి**

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:**బీసీ జన జాగరణ జాతర ఎక్సిబిషన్ గ్రౌండ్ లో 19వ, తారీకు జరిగే జన జాగరణ జాతర మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహణ గునగంటి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలోని ఎల్బీనగర్ ప్రతిభ మోడల్ స్కూల్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు నేటికీ ఐక్యత భావాన్ని పొందలేకపోయారు,వారి ఐక్యత కోసమే 19వ తారీకు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జన జాగరణ జాతర సభ నిర్వహణ ప్రతి బీసీ నాయకులు కుటుంబ సమేతంగా రావాలని వారు పిలుపునిచ్చారు. బీసీల ఐక్యత రాజ్యాధికారం దిశగా కొనసాగాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు పల్లె వినయ్ కుమార్ మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం ప్రతి గ్రామం నియోజకవర్గ స్థాయిలలో అవగాహన కార్యక్రమాలతో రూపొందించే విధంగా నా వంతు కృషిగా సహకారం అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు పలువురు వక్తలు బీసీల ఐక్యతను చాటి చెప్పే విధంగా ప్రసంగాలు కొనసాగాయి,ఈ కార్యక్రమంలో మాస్ ఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్, మాస్ అధికార ప్రతినిధి మంగిలి పెల్లి శంకర్, పల్లె వినయ్



కుమార్, దేవేందర్ గౌడ్ మల్లేష్ గౌడ్ ఆంజనేయులు పెరిక ,కందుల శ్రీనివాస్, రామ్మూర్తి గౌడ్, దశరథ రజక, గోవర్ధన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నైపుణ్యమే నేటి డిగ్రీ... యువతకు ప్రథమ్ మార్గదర్శనం!

**- ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ హెడ్ దీప్తిసింగ్**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన**



**చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ సరిపోదు... నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం సాధ్యమని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నిర్వహించిన అవగాహన కార్యక్రమం స్పష్టం చేసింది. నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలను అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విశేష స్పందనను పొందింది. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పలు కోర్సులపై వివరించారు. ముఖ్యంగా 4 వీలర్ సర్వీస్ అసిస్టెంట్ (కార్ మెకానిక్), షోరూం హోస్ట్, ఫుడ్ ప్రొడక్షన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి విభాగాల్లో తక్కువ కాలంలో శిక్షణ తీసుకుని ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. "స్కిల్ ఉంటేనే సక్సెస్" అనే సందేశాన్ని నిపుణులు యువతకు అందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హెడ్ దీప్తి సింగ్ మార్గదర్శకత్వం వహించగా, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట రమణ, జిల్లా ఫీల్డ్ కోఆర్డినేటర్ పద్మ సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కంచాలత, కెరీర్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎ. కవిత విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువత తమ భవిష్యత్తుపై స్పష్టత పొందడమే కాకుండా, స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి ప్రేరణ పొందారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు ఇది ఒక మార్గదర్శకంగా నిలుస్తోంది. ప్రథమ్ కార్యాలయం రంగారెడ్డి జిల్లా, ఫరూక్నగర్ మండలం, లింగారెడ్డిగూడ గ్రామంలో ఎస్సార్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్నదని, మరిన్ని వివరాల కోసం జిల్లా ఫీల్డ్ కోఆర్డినేటర్ పద్మ (సెల్: 9849416408)ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల వెరిఫికేషన్ లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** రేవంత్ అన్న ప్రభుత్వంలో పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతమైంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఆకారపు అరుణ్ పటేల్ సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంకట్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, వాసవి నగర్ లో గల దరఖాస్తుదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి, వారి వద్ద ఉన్న ల్యాండ్ డాక్యుమెంట్లను అర్హతలను అధికారులు వెరిఫై చేస్తున్నారు. నిజమైన పేదలకు, అర్హులైన వారందరికీ ఈ పథకం ద్వారా న్యాయం జరిగేలా చూడటమే మా లక్ష్యం. పారదర్శకమైన రీతిలో ఈ సర్వే కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎస్సీ అంజనేయులు అధికారి హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రాఘవేంద్ర రాజేష్ చోట మిట్టు పద్మ మాధవి సాయి కాలనీవాసులు పాల్గొన్నారు



# సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి )** సామాన్యులనే కాకుండా ప్రజాప్రతినిధులను కూడా సైబర్ నేరగాళ్లు వదలడం లేదు. తాజాగా జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయారు. కేంద్ర ప్రభుత్వ పథకం పేరుతో నమ్మబలికిన ఓ కేటుగాడు ఆయన నుంచి లక్ష రూపాయలు కాజేశాడు. నిందితుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఫోన్ చేసి, తాను కేంద్ర ప్రభుత్వ ప్రతినిధినని పరిచయం చేసుకున్నాడు. వికసిత్ భారత్ పథకం కింద అర్హులైన వారికి రూ. 10 లక్షల వరకు రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికాడు. మీ నియోజకవర్గంలోని అర్హుల జాబితా పంపిస్తే వారికి ఈ రుణాలు మంజూరు చేస్తామని నమ్మించాడు. నిందితుడి మాటలు నమ్మిన ఎమ్మెల్యే, ప్రాసెసింగ్ ఫీజు కింద ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున మొత్తం రూ. లక్షను నిందితుడు సూచించిన నంబర్కు ఫోన్ పే ద్వారా పంపారు. అయితే, ఆ తర్వాత నిందితుడు మరిన్ని డబ్బులు కావాలని డిమాండ్ చేయడంతో ఎమ్మెల్యేకు అనుమానం వచ్చింది. ఆరా తీయగా తాను మోసపోయానని గ్రహించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే పోలీసులను ఆశ్రయించారు.



**కేసు నమోదు.. దర్యాప్తు ప్రారంభం**

ఈ ఘటనపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడి ఫోన్ నంబర్, లావాదేవీల వివరాలను పోలీసులకు అందించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, సైబర్ క్రైమ్ విభాగం సహాయంతో నిందితుడిని పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. చదువుకున్న వారు, సెలబ్రిటీలు కూడా ఇలాంటి మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# కూకట్‌పల్లి కి ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు కావాలని పోరాడి తీసుకువచ్చాం

**- జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకే క్యాంపస్ లో ఉండటంతో స్థలం సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**

**- అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో నాలుగు ఎకరాల స్థలాన్ని డిగ్రీ లేదా, జూనియర్ కళాశాలకు కేటాయించాలి**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన నూతన భవనాన్నీ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకోవాలంటే నాంపల్లి వెళ్లి డిగ్రీ ఇంటర్ చదువుకునే రోజులలో కూకట్ పల్లి కి ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు కావాలని పోరాడి తీసుకువచ్చానని కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. కళాశాలను కూకట్ పల్లి కి మంజూరు చేసినప్పటికీ మౌలిక వసతులు లేక పోవడంతో విద్యార్థులకు కావాల్సిన బెంచీలు ఇతర సదుపాయాలను ఒక సంవత్సర కాలం పాటు సొంత నిధులను ఖర్చు చేసి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఆనాడు ముందుచూపుతో చేపట్టిన కళాశాల ఏర్పాటు నేడు తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో అగ్రగామిగా కూకట్ పల్లి డిగ్రీ కళాశాల ఉండే స్థాయికి చేరిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకే క్యాంపస్ లో ఉండటంతో స్థలం సరిపోక రెండు కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలంతో పాటు కెపి హెచ్బి, బాలానగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని వాటిలో నాలుగు ఎకరాలు డిగ్రీ లేదా జూనియర్ కళాశాలకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ నిధులు లేకపోతే సీ ఎస్ ఆర్ నిధులతో భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తానని ఏమ్మెల్యే తెలిపారు. భూమి కేటాయించేందుకు కలెక్టర్, విప్ మహేందర్ రెడ్డిలు కృషి చేయాలని కోరారు. కూకట్ పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన నూతన భవనాన్నీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తదితర అధికారులు, కళాశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, కలెక్టర్ లు మాట్లాడుతూ, నూతన భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలతో పోటీగా నిలిచేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రానికి, జిల్లాకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, సభిహా గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా ఉంటారు

**- ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి**

**- వాహనదారులకు అవగాహన కల్పించిన కూకట్ పల్లి ట్రాఫిక్ సి.ఐ తిమ్మప్ప**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన లభించింది. కూకట్ పల్లి ట్రాఫిక్ సి.ఐ తిమ్మప్ప నాయకత్వంలో ఈ కార్యక్రమం క్రమబద్ధంగా సాగింది. సిఐ తిమ్మప్ప స్వయంగా రోడ్డుపైకి దిగి హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి, వారి ప్రాణ రక్షణలో హెల్మెట్ ఎంత కీలకమో వివరిస్తూ చైతన్యం కల్పించారు. హెల్మెట్ ధరించినప్పటికీ స్ట్రాప్ సరిగా పెట్టుకోని వారికి కూడా జాగ్రత్తలు సూచించారు. పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేస్తూ, నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను అభినందించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిపారు. ఇక పాదాచారుల భద్రతపై కూడా సిఐ తిమ్మప్ప ప్రత్యేక దృష్టి సారించారు. సిగ్నల్ వద్ద ఎరుపు దీపం వెలిగినప్పుడు వాహనదారులు తప్పనిసరిగా ఆగి, పాదాచారులు రహదారి దాటే వరకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించారు.

# వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి -- సిపిఎం డిమాండ్



**పరిగి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** జిల్లాలో నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమై పది రోజులు గడిచినా ఉపాధి హామీ పనులు ప్రారంభించకపోవడం పట్ల సిపిఎం పరిగి ఏరియా కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం వంటి జీవనాధార పథకాన్ని అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, కావాలనే పనులు ఆలస్యం చేస్తూ పేదల జీవనాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వేసవి కాలంలో ఉపాధి పనులు లేకపోవడంతో ప్రజలు మళ్లీ వలస బాట పట్టే పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రభుత్వాల నిర్వాకానికి నిదర్శనమని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే కుట్రలో భాగంగా నిధులను తగ్గిస్తూ, అనవసరమైన నియమాలు (ఫోటో క్యాప్చర్, థంబ్ ఇంప్రెషన్ వంటి) విధిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలోని బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై మౌనం వహించడం దురదృష్టకరమని, ప్రజల సమస్యలపై పోరాడాల్సిన బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని జిల్లాలోని అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, పని కోరుతున్న ప్రతి కార్మికునికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆలస్యానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి హబీబ్, ఎహ్. సత్యయ్య, మహిపాల్ రెడ్డి, సత్యయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉమేష్‌గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించిన మధుయాష్కి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** సాహెబ్ నగర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు ఉమేష్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఉమేష్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉమేష్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ , చంపాపేట డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి , హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు కర్మాన్ఘాట్ దేవాలయ డైరెక్టర్ కంచర్ల కవిత , నాయకులు బండిగారి అశోక్ గౌడ్ , పర్వతి గణేష్ రెడ్డి కొత్త శ్రీధర్ గౌడ్ , కొప్పుల వెంకటరెడ్డి , సుమన్ గౌడ్ , పోచబోయిన సురేష్ యాదవ్ , మణిశ్రీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ సక్సెస్ మీట్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన పాస్టర్స్



**ఉప్పల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** మల్లాపూర్, నాచారం డివిజన్‌ల పరిధిలోని హెచ్‌బి కాలనీ ప్రాంతంలో నిర్వహించిన "రన్ ఫర్ జీసస్ " కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమం రెవ్. శ్రీరామ్ తిమోతి ఆధ్వర్యంలో జరిగింది. సుమారు 5000 మంది విశ్వాసులు, యువత మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి పాస్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికిసహకరించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రభుదాస్ గోల్లురి అంజయ్య, దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ పాస్టర్స్ తిముతీ సామ్యూల్ రంగారావు, దేవదానం, జకర్య, సాంసన్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**- ఆచూకీ తెలిసినవారు బాలానగర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి... సీఐ నరసింహారాజు**



**బాలానగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా డబల్ బెడ్ రూమ్ సముదాయం సమీపంలో గురువారం ఒక అజ్ఞాత వ్యక్తి మృతదేహం పడి ఉందన్న సమా చారం తో బాలానగర్ సీఐ నర్సింహా రాజు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, మృతుడి వయస్సు 50–55 ఏళ్ల మధ్య ఉంటుందని, అతను ఎరుపు రంగు టీ షర్ట్, లుంగీ ధరించి ఉన్నాడని వెల్లడించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుడిని గుర్తించిన వారు వెంటనే 8712663209 లేదా 87126 63200 నెంబర్లను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు కోరారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

## - అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ (స్థానిక సంస్థలు) అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. గురువారం ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 20 నుండి 27 వరకు జరిగే పరీక్షలను సమన్వయంతో నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే, పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విభాగం సమన్వయంతో పని చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

# కొత్తపల్లి గ్రామంలో షుగర్,బిపి పేషెంట్లకు ఉచిత హెల్త్ క్యాంప్




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 09 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఎల్సిడి స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్ షుగర్ బీపీ లపై హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపులో పాల్గొన్న స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు. ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ డాక్టర్ శ్రావణ్ ద్వారా హెల్త్ చెకప్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . చక్కెర, ఉప్పు మరియు సంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలు రక్తపోటును పెంచి,గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ ఆహారాలకు దూరంగా ఉండటం ద్వారా,మీరు మీ రక్తపోటును ముందుగానే నియంత్రించుకోవచ్చు. దీనికి బదులుగా,పండ్లు,కూరగాయలు,తృణధాన్యాలు మరియు కొవ్వు తక్కువగా ఉండే ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. 30 ఏళ్లు నిండిన ప్రతి ఐదుగురిలో ఒకరికి షుగర్ వస్తున్నందున,ఇటువంటి క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవడం మంచిది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సురేందర్,జంబుల రాఘవేందర్,వార్డు మెంబర్లు కటికే యాదిలాల్,జోగు అలవేలు కృష్ణ,జోగు వెంకటమ్మ శ్రీనయ్య,పెంటల చెన్నయ్య,కర్నే రాములు, హెల్త్ సూపర్వైజర్ విజయ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఏఎన్ఎం పుష్పలత ఆశ వర్కర్లు నరసింగమ్మ మరియు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆలయ అభివృద్ధిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు లక్కీడిప్ ద్వారా ప్లాట్స్ కేటాయింపు




**కొడంగల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం ఇండ్లను కోల్పోయిన లబ్దిదారులకు మున్సిపల్ చైర్మెన్ నందారం ప్రశాంత్ గుప్తా అద్వార్యములో లక్కి దిఫ్ ద్వారా ప్లాట్స్ కేటాయించడం జరిగినది. గురువారం కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో ఇల్లు కోల్పోయిన బాధితులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇల్లు కోల్పోయిన బాధితులందరికీ ప్లాట్స్ కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ శ్రీమతి ఎస్ రాజేశ్వరి , (రెవెన్యు) వికారాబాద్, కొడంగల్ తహసిల్దార్ , శ్రీ. పి.రాంబాబు, మున్సిపల్ కమీషనర్ బలరాం నాయకులతో కలిసి ఇల్లు కోల్పోయిన బాధితులకు లక్కీ డీప్ ద్వారా కేటాయించారు. మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొనినారు.

# కొడంగల్ అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎం స్పెషల్ సెక్రటరీ శ్రీనివాసరాజు :



**కొడంగల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ ప్రాంత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, అట్టి ఆలయం పునర్ నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలని సి ఎం స్పెషల్ సెక్రటరీ శ్రీనివాస్ రాజు అన్నారు. గురువారం కొడంగల్ నియోజకవర్గం కడ అభివృద్ధి కార్యాలయం లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గార్ల తో కలిసి ఆలయం నిర్మాణ పనులు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ టి సి, స్పోర్ట్స్, కల్చర్, ఇందిరమ్మ ఇండ్లు,శాఖ ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ విశిష్ట ప్రాముఖ్యత కలిగిన ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్య మంత్రి గారుసంకల్పించారని, రూ. 110 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని,అన్ని శాఖ ల సమన్వయం తో నిర్మాణం పనులు జరగాలని ఆదేశించారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధి పనులలో పురోగతి ఉండాలని, ఏవైనా సమస్య లు ఎదురైతే మావంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకొని, అన్ని శాఖల పరంగా పనులలో జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. వంద శాతం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకు రావాలాన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతను కాపాడుతూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో డైరెక్టర్ అఫ్ కల్చర్ నర్సింహా రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఇ రాజేశ్వర్ రెడ్డి,హౌసింగ్ కార్పొరేషన్ సి ఇ చైతన్య కుమార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ రాజేశ్వరి, కడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# శ్రీ మహాలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన సీఎం స్పెషల్ సెక్రటరీ శ్రీనివాసరాజు

## - బాలాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న సీఎం స్పెషల్ కార్యదర్శి శ్రీనివాసరాజు





**కొడంగల్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ శ్రీ మహా లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో లితెలంగాణ రాష్ట్ర ఉన్నతాధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ముందుగా బాలాలయంలోని శ్రీ మహా లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీ కె. ఎస్. శ్రీనివాసరాజు ఇతర అధికారులతో కలిసి దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్శనలో తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, వికారాబాద్ జిల్లా కలెక్టర్, కాడా అధికారి వెంకట్ రెడ్డి , ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, జీఎస్వీ సూర్యనారాయణమూర్తి , (చీఫ్ ఆర్కిటెక్ట్), అలాగే తెలంగాణ దేవాదాయ శాఖ మరియు తెలంగాణ ఆర్‌డబి శాఖ అధికారులతో కూడిన బృందం పాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అధికారులు చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం అధికారులకు దేవాలయ ధర్మకర్తలు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# కొత్తపల్లి లొ శిథిలావస్తుకు చేరిన వాటర్ ట్యాంక్

### పట్టించుకోని మిషన్ భగిరథ అధికారులు

### గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ మంచినీటి సరఫరా లైన్మెన్ మహేష్ పనితీరుపై అగ్రం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

### త్రాగునీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్న గ్రామస్తులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 09 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ వాడు మెంబర్లు ఆధ్వర్యంలో గ్రామంలో తాగు నీటి సమస్య ఎక్కువగా ఉండటంతో గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే లైన్మెన్ మహేష్ సరిగ్గా పని చేయక గ్రామంలో తగినీటి సమస్య ఎక్కువైపోయింది. గత కొన్నేళ్లుగా గ్రామానికి తాగు నీటిని అందించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. అది కూలి ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్‌ను మరమ్మతులు చేపట్టాలని గ్రామపంచాయతీ నుండి మిషన్ భగీరథ అధికారులకు పదుల సంఖ్యలో వాటర్ ట్యాంక్ ప్రమాదంలో ఉందని అధికారులకు చెప్పగా పట్టించుకునే నాధుడే లేకపోయారు. అలాగే గ్రామపంచాయతీ కార్మికులు ట్యాంక్ పైకి ఎక్కి శుభ్రపరచాలంటే భయం భయంతో పైకి ఎక్కడానికి మెట్లు లేక ఇనుప మెట్ల శిథిలా వస్తువుకు చేరడంతో పైకి ఎక్కాలంటే ప్రమాదాలు జరుగుతాయేమో అని భయపడుతున్నారు. అలాగే గ్రామంలో పెద్ద మొత్తంలో కోతులు ఉండడంతో ఇనుప మెట్ల ద్వారా పైకి ఎక్కి అక్కడే నివాసం ఉంటూ కార్మికులు ఇనుప మెట్ల ద్వారా శుభ్రపరచడానికి వెళ్లిన వారిపై కోతులు దాడికి ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ప్రాణాలకే ప్రమాదమని కార్మికులు భయంతో పనిచేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికైనా అధికారులు శరవేగంగా స్పందించి సమస్యని పరిష్కరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.